తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
08 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# ఆరు గ్యారెంటీలు అమలు చేయరా

- గ్యారెంటీలపై బిఆర్ఎస్ నిరసనగా, ధర్నా



**జిన్నారం, జనవరి 7, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రం అంబేద్కర్ ప్రధాన కూడలిలో రైతంగానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని నిరసిస్తూ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందించామని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను అనేక ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా పథకాలకు సైతం కోతలు విధిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ సంవత్సరానికి రూ.15వేల రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని అన్నారు.అనంతరం ర్యాలీగా వెళ్లి మండల కార్యాలయంలోని తహసిల్దార్ గంగ భవానికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు మంద భాస్కర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,మంగయ్య, నక్క వెంకటేష్ గౌడ్, మేడిపల్లి మురళి,తుపాకుల రాజు, అన్నారం గౌండ్ల బిక్షపతి,చిమ్ముల నరసింహారెడ్డి, అభి శెట్టి రాజశేఖర్, ఆలేటి శ్రీనివాసరెడ్డి, వేణు,కంజర్ల శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, వడ్డే గోపాల్, కడలి మురళి, ప్రకాష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

- బి.కె.యస్ నాయకులు ప్రతాప్ రెడ్డి




మిగతా 9లో..

# సంచార చేపల విక్రయ వాహనాన్ని సద్వినియోగం చేసుకోండి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, జనవరి 07, (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ పరిధిలోని చెర్కూర్ గ్రామ ఐక్య సహకార సంఘం వారికి ఇందిరా మహిళా శక్తి లో భాగంగా విజయ మహిళా సంఘం నుండి బుర్ర శాంతమ్మ, కేశ మోని భాగ్యమ్మ, సంతోష, మహిళా సంఘం నుండి చేర్క జంగమ్మ, చైతన్య మహిళా సంఘం నుండి సత్యమ్మ, గంగపుత్ర సంఘం నుండిగ బాలమణి, మొత్తం 5 మందికి మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ సంచార చేపల విక్రయ వహనం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క వాహనం మొత్తం రూపాయలు 10 పది లక్షలు ఇందులో 60% సబ్సిడీ6, లక్షలు ప్రధానమంత్రి మత్య సంపద యోజన కింద 40 శాతం 4, లక్షలు మొత్తం 10 లక్షల యూనిట్‌నీ ప్రారంభించడం జరిగింది.మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు భారతమ్మ, గ్రామ సంఘం అధ్య క్షురాలు శ్రీలత, రాములు, ఏపియం గెల్వాలమ్మ సిసి యాదగిరి, సీసీ రాములయ్య, సీసీ రవి, సీసీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం మోతిలాల్ నాయక్, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్నం భూపతి రెడ్డి, సింగల్ విండో మాజీ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల కృష్ణ,మాజీ సర్పంచ్ కంటోన్ పల్లి రామకృష్ణ,కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి పల్లి అల్లి భాయి, పాల్గొన్నారు.

# చైనా మాంజా అమ్మిన వారిపై చర్యలు

- గాలిపటాల దుకాణాల్లో తనిఖీలు
- రూ. 7400 విలువగల 148 ప్యాకెట్ల చైనా మాంజా సీజ్
- సీఐ మహేష్ గౌడ్

**సదాశివపేట, జనవరి 7, (జనంసాక్షి):** ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ మహేష్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద గాలిపటాల దుకాణాల్లో సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్‌లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా దుకాణాల్లో ఉన్నా,ఎవరైనా విక్రయించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాను, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదకరమని తెలిపారు. బైక్ పై వెళ్లే వారి మెడకు, కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. పర్యావరణానికి విపత్తుగా ఉండడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చైనా మాంజా విక్రయాలు, వినియోగం పై ప్రత్యేకంగా దృష్టి సారించామని చెప్పారు. ఎవరైనా చైనా మాంజను విక్రయిస్తున్న వినియోగిస్తున్న డైల్ 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మూడు దుకాణాల నుండి రూ. 7400 విలువ గల మొత్తం 148 ప్యాకెట్ల చైనా మంజా అమ్ముతుండగా సీజ్ చేసి అమ్మిన ముగ్గురి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.



# 9న ఇండియా రైతు డిమాండ్ డేను జయప్రదం చేయండి

◆ అఖిల భారత ఐక్య రైతు సంఘం



**కృష్ణ, జనవరి 7, (జనంసాక్షి):** ఈనెల 9న ఇండియా డిమాండ్ డేగా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం కృష్ణ మండలం కాన్ దొడ్డి గ్రామంలో రైతు సంఘం జిల్లా నాయకులు కె లక్ష్మణ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకుడు డి.ఆనంద్ మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల అనుకూలంగా మద్దతు ధరలు రైతు పెట్టుబడిపై 50 శాతం కలిపి నిర్ణయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారనీ అన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశ రైతాంగం ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల రైతులు 13 నెలలుగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తే ఆ సందర్భంగా సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి రైతన్న క్షమాపణ చెప్పి కార్పొరేట్ వ్యవసాయం చట్టాలను వెనక్కి తీసుకొని రైతు సంఘాల డిమాండ్ అయినటువంటి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేస్తామని ఉద్యమ సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను రద్దు చేస్తామని, ఉద్యమ సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకుంటామని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. అంతేకాకుండా మళ్లీ దొడ్డిదారిన కార్పొరేట్ చట్టాలను అమలు చేసే రకంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని అన్నారు. ఇలాంటి రైతుల వేట విధానాలను విడనాడి రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారము రైతు భరోసాను 15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు 12000 ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేయడం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా హామీలల్లో కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు 15వేల రూపాయల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు నూకలి తిప్పాయ, కాసుల బ్బరాజ్, తయప్పు, శివప్ప, మైబు, గ్రామ పంచాయతీ వర్కర్ మహదేవ్ పాల్గొన్నారు.

## ఘనంగా లూయిా బ్రెయిలీ జయంతి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 7, (జనంసాక్షి):** మహిళ, శిశు, వికలాం గుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ 216 జయంతి వేడుకలను జిల్లా సంక్షేమ శాఖ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.జయ పాల్గొని లూయిా బ్రెయిలీ 216 జన్మ దినోత్సవ వేడుకలను నిర్వచించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అందులకు అందించిన సేవను కొనియాడారు. ము ఖ్యంగా అందుల కొరకు లిపిని కనుగొని అందులకు ఆద ర్శంగా నిలవడం జరిగిందన్నారు. ఆయన ఘనతను గుర్తించడానికి ఈరోజు బ్రెయి లీ 216 పుట్టినరోజు సందర్భంగా అంధులంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని తెలపడం జరిగింది. ముఖ్యంగా బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అందులో ఆదర్శవంతులుగా తీర్చి దిద్దబడ్డారన్నారు. ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులలో స్థిరపడడం జరిగిందన్నారు. అలాగే జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బందితో పాటు అంధులంతా కలిసి ఆయన పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు. కొత్తగా ఉద్యోగాలు సాధించిన అందులకు శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయి అధికారి, సాయి జిల్లాలోని అందులు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

• బి ఎంపీడీవో రహ్మతుద్దీన్



**మాగనూర్, జనవరి 7, (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ మాగనూర్ ఎంపీడీఓ రహ్మతుద్దీన్ ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని కేజీబీవీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థుల భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నమ్మించి రైతులను నట్టింట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

• బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 7, (జనంసాక్షి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టింట ముంచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులకు 2లక్షల వరకు రుణమాఫి చేస్తా మని ఆశ చూపి ఎన్నో కొర్రీలు పెట్టీ నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణ మాఫి చేయలేదని అన్నారు. అలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు 15 వెలు ఇస్తామని చెప్పి ఒక ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. మొదట వరి ధాన్యానికి బోనస్ 5వందలు ఇస్తామని కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ అంటు ఈ ప్రభుత్వం తిరకాసు పెట్టిందని అయినా నేటికీ బోనస్ డబ్బులు రైతు ఖాతాలో జమ చేయకపోవడం చూస్తే ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చి రైతులను నట్టింట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి రైతులు సిద్ధం కావాలని పిలుపనిచ్చారు.

## ముస్లీం స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి

• మున్సిపల్ చైర్మెన్‌కు విన్నవించిన కౌన్సిలర్లు



**వనపర్తి, జనవరి 07, (జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలో బాలానగర్ సమీపంలో ఇంతవరకున్న ముస్లీంల స్మశాన వాటిక (ఖబర స్తాన్) సమాధులతో నిండిపోయిందని, అందుకే నాగవరం శివారులో గల ప్రభుత్వ భూమిలో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి కౌన్సిల్‌లో తీర్మా నం చేయాల్సిందిగా కోరుతూ పలువురు ముస్లీం కౌన్సిలర్లు మంగళవారం స్థానిక మున్సిపల్ చైర్మెన్ పుట్టపాకుల మహేశ్‌కు వినతిపత్రాన్ని అందజే శారు. విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలు విరివిగా నెలకొల్పుతున్నందున పరిసర అసెంబ్లీ నియోజకర్గాల నుంచి ముస్లీం మైనార్టీలు ప్రతి ఏటా భారీ సంఖ్యలో వనపర్తి పట్టణానికి వచ్చి స్థిరపడుతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకే నూతన స్మశాన వాటిక స్థలం కోసం మున్సిపల్ కౌన్సి ల్‌లో చేసిన తీర్మానం కాపీని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి అందజే యగలరని పేర్కొన్నారు. ముస్లీం మున్సిపల్ కౌన్సిలర్లు మహ్మద్ సమద్ పాష, ఖురున్నిసా బేగం, కోఆప్టెడ్ కౌన్సిలర్లు గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్ బిన్ అలీ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక సహాయం



**ఉర్కొండ, జనవరి 7, (జనంసాక్షి):** మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల పెద్ద రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, అఖిల్, పరమేష్, నవీన్, హరీష్ పాల్గొన్నారు.

## కరాటేలో బెస్ట్ ట్రైనింగ్ అవార్డు అందుకున్న విజయ్



**పెబ్బేరు, జనవరి 7, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా పెబ్బేరుకు చెందిన కుంగ్ పూ కరాటే మాస్టర్ నలవాల విజయ్‌కు మంగళవారం బెస్ట్ ట్రైనీ అవార్డు అందుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి టెన్త్ బెటాలియన్ 2024 బ్యాచ్‌కి 9 నెలల కరాటే ట్రైనింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా అవార్డు మెమొంటోతో పాటు సర్టిఫికెట్‌ను బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు. ట్రైనింగ్‌లో ఉన్న ట్రైనీ పోలీసులకు గెస్ట్ ఫ్యాకల్టీగా 9నెలలు యుద్ధకళ నేర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు. ప్రత్యేకంగా విజయ్‌ను అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఉర్కొండ, జనవరి 7, (జనంసాక్షి):** మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల పెద్ద రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తలసాని అనిల్ రెడ్డి 5 వేల రూపాయలు, హైదరాబాద్ వాస్తవ్యులు నాయిని హైమావతి యాదగిరిరెడ్డి 5000 రూపాయలు మొత్తం పదివేల రూపాయలను కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కటికం రాజు గౌడ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, లక్ష్మయ్య, మహేష్, భాస్కర్‌లి పలువురు గ్రామస్తులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపడం జరిగింది.

## జనవరి 11వ తేదీన జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

• పీ శంకర్ గౌడ్ వనపర్తి జిల్లా కళావేదిక జిల్లా అధ్యక్షుడు




**శ్రీరంగాపూర్, జనవరి 7, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీన (శనివారం) శ్రీరంగాపురం మండల కేంద్రంలో "జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు" నిర్వహింపబడుతాయి. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ముగ్గులు వేయాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించ వలసిన అవసరం లేదు. విజేతలకు ప్రథమ రూ.5000/- బీద్వితీయ రూ.3000/- బీతృతీయ రూ.2000/-ల నగదు బహుమతులు అందజేయబడుతాయి. ముగ్గుల పోటి సమయం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు (రెండు గంటలు). విజేతలను వెంటనే ప్రకటించి గౌరవ అతిథుల చేత బహుమతి ప్రదానం చేయడం జరుగుతుంది.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి
- బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



**నంగునూర్, జనవరి 7, (జనంసాక్షి):** నంగునూరు మండల కేంద్రం లోపార్టీ నంగునూరు మండల ఆధ్వర్యంలో రైతులకు రైతు బంధు 15000 ఇవ్వాలని రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల్లో మేనిఫెస్టో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపి ఎమ్మార్వో సరితకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశాము. నంగునూరు మండలం బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, సీనియర్ నాయకులు సంఘ పురేందర్, మండల బిఆర్ఎస్ వి అధ్యక్షులు గోవిందారం రవి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంపై ప్రధానోపాధ్యాయుల సమావేశం



**నర్వ మండల, జనవరి 7, (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో ఏంఈఓ రామకృష్ణ మండల పరిధి అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజనంలో తగు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణంచారు.విద్యార్థులలో సమర్థులు స్థాయిని పెంచేందుకు కృషి చేయాలనీ తెలిపారు. ప్రతి నెల తల్లి తండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల చదువు గురించి చర్చించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిధి అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్



**కల్వకుర్తి, జనవరి 7, (జనంసాక్షి):** జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్‌లోని వివిధ రకాల పరికరాలు, వాటి పనితీరును మందులు, రికార్డులను పరిశీలించడం జరిగింది. కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్‌కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. ఉర్కొండ మండల కేంద్రంలోని అదేవిధంగా మండల పరిసర ప్రజలు అందరూ కూడా 108 సేవలను ఉపయో గించుకోవాలని పేర్కొనడం జరిగింది. నాగర్కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి, మల్లేష్, పైలట్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## ప్రజా గొంతుకై పనిచేస్తున్న జనంసాక్షి దినపత్రిక

- తహశీల్దార్ దయాకర్ రెడ్డి
- పత్రికలు, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలి
- కృష్ణ ఎస్సై నవీద్
- జనంసాక్షి 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ






**కృష్ణ, జనవరి 07, (జనంసాక్షి):** జనంసాక్షి దినపత్రిక జనం గొంతుకగా పని చేస్తున్నదని, పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. మంగళవారం కృష్ణ మండలం పోలీస్ స్టేషన్‌లో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల ప్రజ లకు శుభాకాంక్షలు తెలుపుతు క్యాలెండర్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్న పత్రికల్లో జనంసాక్షి దినపత్రిక ప్రత్యేక స్థానం అన్నారు. ప్రజా సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు, పత్రికలు ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ప్రజలు ప్రభుత్వాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి, మధ్య వారధిలా పనిచేయాలి, ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ, అభివృద్ధి, పథకాలు, ప్రజలకు చేరవేయండంలో వీటి పాత్ర కీలకమని అన్నారు. పత్రికలు పనిచేసే జర్నలిస్టులకు, స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికీ భయపడకుండా నిజాలు, నిర్భయంగా, వార్తలో రాసి నిజ నిజాలను, నిగ్గు తేల్చాల్సిన బాధ్యత పాత్రికేయుల పై ఉందని అన్నారు. వార్త సేకరణలో ముందు భాగాన నిలుస్తున్న జనంసాక్షి రిపోర్టర్ల బృందానికి, పత్రిక సంస్థ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజానికి నిత్యం సమాచార సేవలు అందిస్తూ జనంసాక్షి పత్రిక దిక్సూచిగా నిలిచిందని అన్నారు. మీడియా ప్రతినిధులు ఎంతో గురుతురమైన బాధ్యతతో సమాజంలో సమాచార స్రవంతిని ప్రసరింప చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రికలు సమస్యలను అనునిత్యం ప్రజల ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. జనంసాక్షి దినపత్రిక రిపోర్టర్ అనునిత్యం అనేక సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు బాధితులకు పక్షాన నిలిచి న్యాయం చేయగలుగుతున్నారని, అన్నారు. ప్రజల గొంతుకుగా నిలుస్తున్న జనంసాక్షి పత్రిక మరింత అభివృద్ధి సాధించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. రాగద్వేషాలకు తావు లేకుండా అక్షరమే ఆయుధంగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తి చూపే విధంగా జనంసాక్షి దినపత్రిక పనిచేయడం అభినందించారు. ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు జయాలు, సంతోషాలు, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలు, కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో, తహశీల్దార్ దయాకర్ రెడ్డి, సిద్ధరామ్ రెడ్డి మాలి పాటిల్ గుడేబల్లూర్, ఎస్సై నవీద్, ఎఎస్ఐ సురేంద్ర బాబు, బిజెపి అధ్యక్షుడు జి శ్రీనివాసులు, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు షేక్ సర్పరాజు, పల్లే సురేష్, దేవేంద్ర తంగడి, మ్యాకల్ భీమ్, రాఘవేంద్ర పూజారి గుడేబల్లూర్, సురేష్ సజ్జన్ రిపోర్టర్, అమర్ నాథ్ గౌడ్ తదితరులు నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మ స్థైర్యాన్ని పెంచుతాయి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జనవరి 07, (జనంసాక్షి):** తరుచుగా క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కంచె రవి అధ్వర్యంలో 6వ వార్డు మెట్‌పల్లి శివాజీ యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను నిరంజన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం సంతబజార్, పాన్‌గల్ టీంల మధ్య టాస్ వేసి ప్రారంభించారు. కెప్టెన్ ముజీబ్, ఆనంద్‌లను అభినందించి ఆయా టీముల సభ్యులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. తాను స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. గెలుపు, ఓటములు సహజమని, వాటిని స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని అన్నారు. క్రమం తప్పకుండ ప్రాక్టీస్ చేస్తే తమకు నచ్చిన ఆటల్లో నైపుణ్యాలు సాధించవచ్చని హితవు పలికారు. సమష్టి పోరాటంతో ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. కౌన్సిలర్ కంచె రవి మాజీ మంత్రిని శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, ఇమ్రాన్, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ముని, అఖిలేందర్, నందిమల్ల సుబ్బు, ముదసర్, తోట. శ్రీను మెట్టుపల్లి నాయకులు గట్టన్న, నరసింహ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం

- ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలుస్తాం
- జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్
- చేర్యాలలో జేఏసీ విస్తృత స్థాయి సమావేశం



**చేర్యాల, జనవరి 07, (జనంసాక్షి):** చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలసి ఈ ప్రాంత ఆకాంక్షా, ఆవశ్యకతను తెలియజేస్తామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారణి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో డా.పరమేశ్వర్ మాట్లాడుతూ. గత నెలలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన సందర్భంలో డివిజన్ ఏర్పాటుకు కలెక్టర్ అనుకూలమైన వైఖరి చెప్పడం వల్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా ఈనెల 20తర్వాత మంత్రుల బృందంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను కలుడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, కొమ్ము నర్సింగ రావు, దాసరి శ్రీకాంత్, మేక మల్లేశం, మంజె మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, సుందరగిరి భాస్కర్, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల రాజు, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, ఎండీ. జహురద్దీన్, గూడ రాజిరెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, మోకు ఉదయ్ రెడ్డి, కురారం బాల నర్సయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లి చంద్రం, వెంకటాద్రి, ఆరుట్ల వినిత్, జిల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

- చేర్యాల సీఐ ఎల్. శ్రీనివాస్
- తెలంగాణ సాంస్కృతిక సారథి బృందంచే అవగాహన



**చేర్యాల, జనవరి 07, (జనంసాక్షి):** ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని చేర్యాల సీఐ ఎల్. శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా చేర్యాల మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ.. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్, సీట్ బెల్ట్, అధిక వేగము, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, తదితర అంశాల గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వాజపేయి యువజన సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ లేవల్ స్పోర్ట్స్

**హుస్నాబాద్, జనవరి 07, (జనంసాక్షి):** హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ నెల 9,10 తేదీల్లో వాజ్ పేయ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మై భారత్, ఎన్వైకే సిద్దిపేట తాలుకా స్థాయి క్రీడలు కబడ్డీ (మహిళలు), షటిల్, వాలీబాల్, రన్నింగ్ (400మీటర్స్) పోటీలు నిర్వహించడం జరుగుతుందని బిజెపి నాయకులు బత్తుల శంకర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వయస్సు 15 - 29 గలవారు అర్హులు, గెలుపొందిన జట్లకు బహుమతులు, క్రీడా సామాగ్రి అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు బత్తుల శంకర్ బాబు 9010030283, మెస్సీ 7660813929, జాల శ్రీనివాస్ జాల శ్రీనివాస్ 9492646577, వరియోగుల అనంతస్వామి, 9912431942, గాదాసు రాంప్రసాద్ 7731818561, నంబర్లకు ఫోన్ చేసి, జట్టు వివరాలను నమోదు చేసు కోగలరు.

**గమనిక: ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు**



## భారీగా పట్టుబడ్డ నల్ల బెల్లం

- 1.38 లక్షల అంచనా
- 630 కేజీల బెల్లం, 50 కేజీల అలం స్వాధీనం
- కారు సీజ్ వ్యక్తి అరెస్టు

**ఉప్పునుంతల, జనవరి 07, (జనంసాక్షి):** నాటుసారా తయారీ కోసం హైదరాబాద్ నుంచి ఉప్పనూతల మండలం దేవదారికుంట గ్రామానికి కారులో బెల్లం తరలివెలుతుందానే సమాచారం మేరకు అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సూ ర కృష్ణ బృందం కలిసి అచ్చంపేట్ హాజీపూర్ ప్రాంతంలో మంగళవారం మాటు వేసి కారును పట్టు కున్నారు కారులో తనిఖీలు నిర్వహించగా 21 బ్యాగుల బెల్లం సంచులు కనిపించాయి. ఒక్కొక్క బెల్లం బ్యాగులో 30 కేజీల బెల్లం ఉంటుంది. మొత్తంగా 680 కేజీల బెల్లం, బెల్లంతో పాటు 50 కేజీల అలం, 10 లీటర్ల నాటుసారా లభించింది వారు తెలిపారు. అదేవిధంగా శివ అనే వ్యక్తి తన మారుతి 800 అనే కారులో బెల్లం, అల్లంను తీసుక వెలుతున్నట్లు అంగీకరించాడు. పట్టుకున్న బెల్లం అల్లం కారుతో కలిపి రూ. 1.38 విలువ ఉంటుం దాని అంచనావేశారు బెల్లం కారును పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ డైరెక్టర్ వి.బి.కమలా సన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ డి.గాయత్రి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓతోపాటు ఎస్సై సతీష్, కానిస్టేబుళ్లు అంజనేయులు, బాలయ్య, నవీన్, పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు : ఏవో లావణ్య




**శివ్వంపేట, జనవరి 7, (జనంసాక్షి):** తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో కూడిన ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని లావణ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగులో భాగంగా కొందరూ రైతులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నాలుగో సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ నిరంతర దిగుబడి వస్తుందని ఎకరాకు 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుత టన్ను ఆయిల్ ఫామ్ ధర 21వేలు ఉందని, భవిష్యత్తులో ఇంకా ధర పెరిగే అవకాశం ఉందనీ ఆమె చెప్పారు. అలాగే మొక్కకి మొక్కకి 9 మీటర్ల దూరం ఉంటుంది, కాబట్టి అంతర పంటగా ఇతర ఆరుతడి పంటలు సాగు చేసుకోవచ్చని, రైతులందరూ సాంప్రదాయ పంటలను వదిలి ఫామాయిల్ సాగుచేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భువనేశ్వరి, అలాగే ఫామ్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి అజయ్ (9542618737) పాల్గొన్నారు.

## బిజెపి నేత కుటుంబాన్ని పరామర్శించి. ఆర్థిక సహాయం చేసిన నేతలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 07, (జనంసాక్షి):** దివంగత బీజేపీ నేత నారా కొండయ్య కుటుంబ సభ్యులను మంగళవారం బీజేపీ పార్టీ నాయకులు కలిసి పరామర్శించి వారి కుటుంబానికి రూ, 10 వేలు ఆర్థిక సాయం అందించారు. కొండయ్య మృతి పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నర్సన్ గౌడ్, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాజేష్ యాదవ్, మల్లేష్, వేణు, రమేష్, సురేందర్ గౌడ్, మహేష్, నరేష్, వెంకట స్వామి, మహేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, జనవరి 7, (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గంలో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజయుడు మంగళవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన అలంపూరు నియోజకవర్గం అభివృద్ధి దశలో వెనుకబడిందని నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ లాస్ట్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వనపర్తి టౌన్, జనవరి 07, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో 1969-70 మల్టీ పర్పస్ లాస్ట్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వనపర్తి పట్టణంలోని దావ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నేడు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాశక్తి దినపత్రిక మాజీ ఎడిటర్ సదుర్ల వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. బంగారు మదన్మోహన్, డి శ్రీనివాసరెడ్డి, బి. లక్ష్మయ్య, కృపాకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, గోపాల్ జీరావ్ల నేతృత్వంలో ఈ ఆత్మీయ మిత్రుల అపూర్వకలయిక అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు సోమ సుందరం ను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ తమ కుటుంబ వివరాలను ఒక్కొక్కరు వేదిక ద్వారా చెప్పారు. తమతో పాటు చదువుకున్న వారు కొందరు మరణించడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సదుర్ల వినయ్ కుమార్ విలేకరులతో చెప్పారు. ముఖ్యంగా తమ బ్యాచ్‌కు చెందిన వారు పేదరికంతో ఏదైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలని తాము నిర్ణయించామని చెప్పారు. అలాగే వనపర్తి రాజభవనమైన ప్రస్తుత పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పూర్వం మాదిరిగా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలిచామన్నారు. తదుపరి తమ ఆత్మీయ సమ్మేళనంలో తప్పనిసరిగా తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని నిర్ణయించామన్నారు. అలాగే 2030 నాటికి బ్యాచ్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నందున పెద్ద ఎత్తున ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని ఆయన వివరించారు.

## ఆకునూర్ ఇమ్మానియేల్ గాస్పల్ మందిరంలో దుప్పట్ల పంపిణీ




**చేర్యాల, జనవరి 07, (జనంసాక్షి):** చేర్యాల మండలం ఆకునూరు గ్రామం ఇమ్మానియేల్ గాస్పల్ మందిరంలో మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ స్టేట్ కోఆర్డినేటర్ జంగిటి కృపావరం ఆధ్వర్యంలో మంగళవారం వంద మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆం ౼ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాస్, కోతి పాల్, గడిపే పీటర్, ఖాత చంద్రయ్య, కోడూరి చంద్రయ్య, కోతి బాబు, కోతి మోష, ఎర్రోళ్ల సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘన కేసులో జైలు శిక్ష..!



**హుస్నాబాద్, జనవరి 07, (జనంసాక్షి):** హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేట మండల గండిపల్లి గ్రామం డాక్య తండకు చెందిన ముదవత్ కిషన్ గతంలో గుడుంబా తయారీ చేసి రవా ణా చేస్తూ పట్టుబడగా అక్కన్నపేట తహ సీల్దార్ ముందు బైండోవర్ చేశామని, మరోసారి బైక్‌పై గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను అక్కన్నపేట తహసీల్దార్ ఆదేశాల మేరకు ముదవత్ కిషన్‌ను కరీంనగర్ జైలుకు తరలించ డం జరిగిందని హుస్నాబాద్ ఎక్సైజ్ సీ.ఐ. పవన్ తెలిపారు. స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం చేసినా గుడుంబా తయారీదారులకు బెల్లం పటికలు సరఫరా చేసినా చర్యలు తీసుకుంటామని, పీ.డీ. ఆక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించుకోవాలి

- టి.ఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య



**వీపనగండ్ల, జనవరి 7, (జనంసాక్షి):** ప్రభుత్వం విద్యా రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య అన్నారు. మంగళవారం వీపన గండ్ల మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ 2025 సంవత్సరపు నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ నరసింహ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్, పి.శ్రీనివాస్‌తో పాటు కలిసి డైరీ, క్యాలెండర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మిగిలిపోయిన ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన 4 పెండింగ్ డిఎలను, పిఆర్సీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బక్కన్న, శ్రీనివాసులు, మండల అధ్యక్ష కార్యదర్శులు బడికల రామచంద్రయ్య, వి.స్వామి, జితేందర్ గౌడ్, కృష్ణయ్య, సాయిలత, శ్రీలత, కవిత, దేవేందర్, సురేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండి

## ప్రాణాలు రక్షించుకోవాలి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి బ్యూరో, జనవరి 07,(జనంసాక్షి):** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండి ప్రాణాలు రక్షించుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగం గా మంగళవారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడిపే వారిని, సీట్ బెల్ట్‌తో కార్ నడుపుతున్న వారిని జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, పోలీస్ సిబ్బందితో కలిసి వాహనదారులకు పువ్వులు ఇస్తూ అభినందించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తన ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాన్ని రక్షించేందుకు రోడ్డు భద్రత నియమాలు ఖచ్చి తంగా పాటించాలని సూచించారు. ఎవరైతే నిబంధనలు పాటించడం లేదో అలాంటి వారిని జరిమానాలు విధించాలని రోడ్డు రవాణా అధికారిని ఆదేశిం చారు. జిల్లాలోని వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అడ్డం దిడ్డంగా, అధిక వేగంతో నడపకుండ రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. మానస, డి.పి.ఆర్.ఒ సీతారాం, సబ్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన విలేజ్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఫోర్

- మొదటి విజేత ఎస్ఎస్ ఇన్ఫ్రా



**ఉప్పునుంతల, జనవరి 07, (జనంసాక్షి):** మండల పరిధిలోని దేవదారి కుంట తాండ గ్రామలో అచ్చంపేట విలేజ్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఫోర్ ముగిశాయి అని నిర్వాకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు టీంలు పాల్గొన్నాయి. గత 14 రోజు లుగా సాగిన క్రికెట్ మ్యాచ్లో 98 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ఫైనల్‌కి ఎస్ఎస్ ఇన్ఫ్రా, సేవాలాల్ వారియర్స్ తలపడగా మొదటి బహుమతి ఎస్ఎస్ ఇన్ఫ్రా, రెండవ బహుమతి సేవలాల్ వారి యర్స్ గెలుపొందడం జరిగింది. ఈ మ్యాచ్‌కి మొదటి బహుమతి 30000/- రూపాయలు అందించిన వారు క్రీ.శ. మునావత్ అమర్ సింగ్ %వా%% లక్ష్మణ్, ద్వితీయ బహుమతి 15000/- రూపాయలు అందించి నవారు డాక్టర్ కొత్త చిన్న జంగి రెడ్డి, ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్, షీల్డ్ దాత యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మొగిలి మహేష్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఉప్పునుంతల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సజ్జు, యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, రామచంద్రయ్య, క్రికెట్ మేనేజ్మెంట్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునావత్ గోవింద్ సింగ్, రమేష్, రవిందర్, అఖిల్ క్రీడాకారులు క్రీడ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరాబోతుపొంది

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం, జనవరి 7, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ రెండు పడకల గది ఇళ్ల ప్రభుత్వం డిజైన్ నమూనా ఇంటి నిర్మాణం కోసం మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో మరో అద్భుతమైన పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం వెనుకబడిన పేద ప్రజల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుంది అని ఇందిరమ్మ ఇళ్ల నమూనాతో కూడిన ఇంటిని నిర్మాణం చేపట్టి తొందరలోనే వాడుకలోకి తీసుకొస్తామని అన్నారు. అన్ని వర్గాల పేద ప్రజలకు అండా దండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుగుణ ఎంపీడీవో వెంకట చారి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ క్యామ రాజు, మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ శ్యామ్ సుందర్, మామిడి మాడ వెంట్రావు, రవి నాయక్, రెడ్డి ,రాములు, గంజాయి రమేష్,దేవన్న యాదవ్, నవీన్, వాస నాగేశ్వర్, అజీమ్, ఆగారం ప్రకాష్, జయకర్, మునుగాల బాబు, గౌస్, పాల్గొన్నారు.

## కులవృత్తిని కాపాడి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
- నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 07, (జనంసాక్షి):** నాయి బ్రాహ్మణులు కులవృత్తిని కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదగాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మంజీరా నగర్ విద్యుత్ శాఖ యూనియన్ కార్యాలయాలో జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి రమేష్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, మాజీ తాహసిల్దార్ కిష్ట య్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు వృత్తిని కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. క్షౌర వృత్తి అనేది వంశపారం పర్యంగా వస్తున్నదని, కొన్ని కార్పొరేట్ సంస్థలు వృత్తిలోకి చొరబడి తమ పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు నాయీ బ్రాహ్మ ణులు కులవృత్తి చేసుకుంటూ సమాజానికి సేవలం దిస్తున్నారని అన్నారు. మనిషి పుట్టుక నుంచి చని పోయేంత వరకు నాయీ బ్రాహ్మణుడు లేనిది ఏకా ర్యం జరగదన్నారు. రజక వృత్తిని ఇతరులు నిర్వ హించరాదని ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసిందన్నారు. క్షౌరవృత్తికి కూడ జీవో తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.కొంతమంది ఇతర కులస్తులు క్షౌరవృత్తిని కొనసాగిస్తున్నారని. అలాంటి వారికి సంఘం తరపున నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాం తం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రామ్, ముఖ్య సలహాదా రులు సాయినాథ్, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు వీరన్న, వీరభద్ర అంజయ్య, మురళి, రవి, లక్ష్మణ్, మురళి, ప్రసాద్, చేర్యాల ఆంజనేయు లు, పుల్కల్ అధ్యక్షులు హరీష్, చౌట్కూర్ అధ్య క్షులు గంగారం, సంగారెడ్డి మండల అధ్యక్షులు సాయి నాథ్, కంది శ్రీకాంత్ మునిపల్లి నాగేష్, ఝు ర సంఘం సుభాష్, గుమ్మడిదల నర్సింలు, పటా న్చెరు రుకుమయ్య, సదాశివపేట్ రవి, కొండాపూర్ గోవర్ధన్, హత్నూర బిక్షపతి, లింగయ్య, మండల సభ్యులు శంకర్, రుక్మయ్య, వెంకటేశం, వట్టిపల్లి వీరయ్య, మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో హింస రాజకీయాలకు భౌతికదాడులకు తావు లేదు

• బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ రాజగౌడ్



మక్తల్, జనవరి 07, (జనంసాక్షి): ప్రజాస్వామ్యంలో హింస రాజకీయాలకు భౌతికదాడులకు తావు లేదని బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ రాజగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపంద చర్య అని ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు తావు లేదు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయి. గతంలో సొంతపార్టీకి చెందిన ముఖ్యమంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అసమర్థ పాలన నతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఇలాంటి దాడులను ఆపకపోతే ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని అన్నారు. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి మా కార్యకర్తలను గాయ పరిచే విషయం ముఖ్యమంత్రికి ఇంతవరకు తెలి యదా అని ప్రశ్నించారు. ఖబడ్దార్, అసహనం కో ల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే దేశంలో కాంగ్రెస్ కు ఉన్న కొద్దిపాటి నాయకులు తి రుగలేని పరిస్థితులు ఏర్పడుతాయి. రాష్ట్రంలో ఈ రకమైన దాడులతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే నిరసన తెలియజేయండి అంతే కాని కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం. రాళ్లు, కర్రలతో దాడికి దిగడం సరి కాదు. ఢిల్లీకి చెందిన మాజీ ఎంపీ రమేశ్ బిధూరీ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా అసహనంతో దాడులు చేయడం సరైనదేనా అని ప్రశ్నించారు.

## మార్కెట్ డైరెక్టర్ నాగరాజుకు సత్కారం



మక్తల్, జనవరి 07, (జనంసాక్షి): మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన తంగిడి నాగరాజును యాదగిరి జిల్లా కురభ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి జిల్లా కురభ సంఘము అధ్యక్షులు ఐకూరు మల్లన్న, యాదగిరి తాలూకా గ్రామ పంచాయతీ సభ్యులు మార్లింగ, రేవన్న, మాజీ మంత్రి పీఏ కడలి మల్లప్ప, కృష్ణ మండలం అధ్యక్షులు మహాలింగప్ప, తాలూకా ఉపాధ్యక్ష కూన్సి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం





మక్తల్, జనవరి 07, (జనంసాక్షి): మక్తల్ పట్టణంలోని ఖాజీపూరా వీధిలో మైనారిటీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ ఫయాజ్, షాలం అలాగే ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వాకిటి శ్రీనివాసులు (కారంపొడి) లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి, వారి రాజకీయ ప్రాతినిధ్యం పెంపుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేస్తున్న కృషిని ప్రశంసించారు. మైనారిటీలకు రెండు డైరెక్టర్ పోస్టులు కేటాయించడంతో పాటు, ఎమ్మెల్యే సొంత వీధి అయిన వాకిటిగేరి ఖాజీపూరాకు రెండు డైరెక్టర్లను నియమించడం పట్ల వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది మైనారిటీలకు నిజమైన ప్రోత్సాహమని పేర్కొన్నారు. అలాగే ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వాకిటి శ్రీనివాసులు వీధిలో గర్వకారణమని అన్నారు. ఇది ముదిరాజ్ కుల సమాజం మాత్రమే కాకుండా, మొత్తం మక్తల్ ప్రజలకు స్ఫూర్తిదాయకమైన విషయం అని అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్ని స్వామి, నరేంద్ర చారీ, కిట్టు చారి, కృష్ణమూర్తి, బ్యాంకు రాము, మైనారిటీ పెద్దలు అబ్దుల్ ఖదీర్ సహాబ్, ఖాజీ షహబుద్దీన్, మౌలానా లియాఖత్ అలీ, శివ, భరత్ సాగర్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి అధ్యక్షుడు మిర్చి జన్మదిన వేడుకలు

• శుభాకాంక్షలు తెలిపిన ఎంపి.అరుణ



నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాలమూరు ఎంపి.డి కే.అరుణ ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ, కే. రతాంగ్ పాండు రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు మదన్, సిద్ధి వెంకట్ రాములు, నందు నామాజీ, సత్య రఘుపాల్ రెడ్డి, కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణ ,మండల ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక



కల్వకుర్తి, జనవరి 07, (జనంసాక్షి): కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్ పట్టణ అధ్యక్షుడు శివ జగదీశ్వర్‌ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ హాజరయ్యారు. ఎన్నికల అధికారులుగా విసనకర్రల చంద్రకుమార్ మేడిశెట్టి సురేష్‌లు వ్యవహరించారు. పట్టణ అధ్యక్షునిగా వాస శేఖర్, మండల అధ్యక్షునిగా గంధం ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జూలూరు వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, కల్వ మనోహర్, బొమ్మ ఆంజనేయులు, శ్రీధర్, పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా



మాగనూరు, జనవరి 7, ( జనంసాక్షి): ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇంటిముందు ఆశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాగనూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అప్రోచ్‌కు ఆశ వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లను ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో నిర్ణయించాలని ఆశ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండలం ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శాంతమ్మ సత్యమ్మ, సుగుణ, పార్వతీ, అనంతమ్మ, కృష్ణ మండల అధ్యక్షురాలు గౌరమ్మ పద్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

• రైతుభరోసా 15వేలు జమచేయాలి
• తాసిల్దార్‌కు వినతి పత్రం




ఉప్పునుంతల, జనవరి 7, (జనంసాక్షి): రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతు భరోసా 15 వేలు జమ చేస్తామని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తామని మాట మార్చడం రైతులను మోసం చేసినట్టే అని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం పంటతో కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలి ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం తాసిల్దార్‌కు అందజేయడం జరిగింది అని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

## ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్

వనపర్తి బ్యూరో, జనవరి 07, (జనంసాక్షి): పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పీ.మధుకర్ స్వామి సారథ్యంలో గ్రహణ మొర్రి, కాలిన గాయాలతో అవయవాలు వంకరలు, చేతి వేళ్ళు వంకరలు, జన్యుపర లోపంతో శరీరంపై విపరీతమైన వెంట్రుకలు పెరగడం వంటి సమస్యల నివారణకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, గ్రీన్ ల్యాండ్స్ ఆఫ్ లైన్స్ క్లబ్, సేవా భారతి, మెర్సీ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 17,18 తేదీలలో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి జనవరి 20 నుండి 30 తేదీ వరకు ఉచితంగా సర్జరీలు చేస్తారని క్యాంపు కోసం నేటి నుండి మీ పేర్లను నమోదు చేసుకోవాలని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ అమెరికాకు చెందిన వైద్యులచే హైదరాబాదు నగరంలో ఓల్డ్ మలేపల్లి లోని సీతారాం బాగ్ డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్లో చేపట్టనున్నట్లు తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరాలకు 9542433 427 నెంబర్ను సంప్రదించగలరని తెలిపారు.

## మండల మున్నూరు కాపు సంఘం ఏర్పాటు



**మాగనూరు, జనవరి 7, (జనంసాక్షి):** మండల మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో మంగళవారం మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించిన అనంతరం నారాయణపేట జిల్లా కన్వీనర్ బండి శివరాం రెడ్డి, కో కన్వీనర్ బండి గోపాల్ రెడ్డి, గట్టు రాఘవరెడ్డి, ఆధ్వర్యంలో మండల, గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు దొడ్ల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు మేన్ గడ్డ గోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మున్నూరు రఘునాథ్ రెడ్డి, మండల కార్యదర్శి మేన్ గడ్డ నాగుల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మేన్ గడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు దొడ్ల ప్రహ్లాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మేన్ గడ్డ సుధాకర్ రెడ్డి గ్రామ కార్యదర్శి సతీష్ రెడ్డి కోశాధికారి మెయిన్ గడ్డ జనార్ధన్ రెడ్డి సలహాదారులు నరసింహులు రెడ్డి, మెయిన్ గడ్డ వెంకట్ రెడ్డి, చిన్నయ్యల రాజు రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

# గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మెలగాలి

• సీఐ టంగుటూరి శ్రీను



మల్దకల్, జనవరి 7, (జనంసాక్షి): గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మెలిగి శాంతి సామస్యానికి కృషి చేయాలని గద్వాల సీఐ టంగుటూరి శ్రీను అన్నారు. మల్దకల్ మండలంలోని అమరవాయి బిజ్వారం గ్రామాలలో మంగళవారం ఎస్ఐ నందికర్ తో పాటు పర్యటించి గ్రామాలలో శాంతి సామరస్యాలకు ప్రజలు కృషి చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలుంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాలలో యువకులు గంజాయి తదితర మత్తుపదార్థాల వ్యసనం ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు కోడిపందాలు పేకాట డ్రగ్స్ తదితర వినియోగాలపై తమకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు వస్తే గ్రామాలలో పరిష్కరించుకోవచ్చని లేని పక్షంలో మా సహకారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిగే ప్రమాదాలకు వారి కుటుంబం ఎంతో నష్టపోతుందన్నారు. రైతులు వ్యవసాయ పొలాలలో వాడిన క్రిమిసంహారక మందులను మిగిలిన పక్షంలో వాటిని అక్కడే పారబోయాలని దానిని ముందు వాడతాం అని స్టాక్ పెట్టుకో రాదని తెలిపారు. క్షణికా వేశాలకు లోనై మిగిలిన క్రిమిసంహారక మందులు తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని సీఐ తెలిపారు. గ్రామాలలో శాంతి సామరస్యం ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎస్సై నందికర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గ్రామాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం లేదని అన్నారు. ఎలాంటి సమస్యలున్న తమ శాఖపరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్సై తెలిపారు. మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎలాంటి సమస్యలు లేవని ప్రస్తుతం కొన్ని కొన్ని సమస్యలు వస్తున్నా వాటిని గ్రామంలోని పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యరెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తూమ్ కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ డిఈఓ



**మఖ్తల్, జనవరి 07, (జనంసాక్షి):** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్లను నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గత రెండు దశాబ్దాల నుంచి నాణ్యమైన విద్య కోసం, అందరికీ సమాన విద్య అందుబాటులో ఉండే, కామన్ స్కూల్ విద్యావిదానం కోసం ఉద్యమిస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు ఎయంఓ విద్యాసాగర్, రాజేందర్, యాదయ్య శెట్టి, సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ఉపాధ్యక్షులు పరంధాములు. సహాయ కార్యదర్శి స్పందన, మక్తల్ మండల బాధ్యురాలు పరంజ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి

• సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన




**ఉప్పునుంతల, జనవరి 7, (జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. పర్మినెంట్ చేయాలి,అని ఉప్పునుంతల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి పర్మినెంట్ చేయాలి. చెల్లిస్తున్నదే అతి తక్కువ వేతనాలు అవి కూడా ఐదు ఆరు నెలలుగా చెల్లించకపోవడం వేతనాలు జీతాలు సరైన సమయంలో అంధక కుటుంబాల పోసిన భారమై కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి పంచాయతీ సిబ్బందికి ఏర్పడింది. కాబట్టి దయచేసి వెంటనే వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆలూరి రమేష్, చిక్కుడు రామచంద్రయ్య, ఆలూరి రాజలింగం, వంగూరు వెంకటస్వామి, బొల్లు భీమయ్య, సభ్యులు పద్మ, జయమ్మ, బాలమ, బాల్ లక్ష్మమ్మ, రమాదేవి, పాత్కూల నవనీత, పాత్కూల శివరాణి, సుగుణ, ఆలూరి అంకుల్, యండి అభిబ్, సిఐటియు నాయకులు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణ సక్రమంగా ఉండాలి

• ఎంఈఓ అనిల్ గౌడ్



**మాగనూరు, జనవరి 7, (జనంసాక్షి):** మధ్యాహ్న భోజన నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంఈఓ అనిల్ గౌడ్ సూచించారు మంగళవారం మండల వనరుల కేంద్రంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ అనిల్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి మిషన్ భగీరథ త్రాగునీటిని ఉపయోగించాలన్నారు. వంటశాలలు పాత్రలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరీక్షల నిమిత్తం అవసరమైన పాఠ్యపుస్తకాలు తీసుకోవాల్సిందిగా ప్రధానో పాధ్యాయులకు తెలిపారు. సిఆర్‌పి కృష్ణ ఐఆర్పి తిరుపతి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన బికేఆర్





**మక్తల్, జనవరి 07, (జనంసాక్షి):** మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి బాలకృష్ణ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డిని, వైస్ చైర్మన్ గణేష్ కుమార్, డైరెక్టర్స్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ వ్యవసాయ మార్కెట్ మంచిగా తీర్చిదిద్దాలని అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచనల సలహాలు తీసుకొని వ్యవసాయ మార్కెట్ పూర్వ వైభవం తీసుకరావాలని ఆకాంక్షించారు. కర్ణాటక ఇతర ప్రాంతాలకు ధాన్యాన్ని తీసుక వెళ్లకుండా మార్కెట్ లోనే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో క్రయ విక్రయాలు జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ రాధాలక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ రవి కుమార్ యాదవ్, వైస్ ఛైర్మెన్ గణేష్ కుమార్, డైరెక్టర్స్ శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శాలం, ఫయాజ్, బాలప్ప, నాగరాజు, మహేష్, జనార్దన్ గుప్తా నాగప్ప, కటం సుధీర్ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 7, (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన హేమలతకు 34,000 రూపాయల చెక్కును చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపీటీసీ వెంకటన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్, ఉప్పరి నారాయణ, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓకి మల్దకల్ గ్రామ సమస్యలపై వినతిపత్రం



**మల్దకల్, జనవరి 7, (జనంసాక్షి):** మండలంలోని వాయలకుంట దగ్గర చికెన్ షాప్ వాళ్ళ కోడి వేస్ట్ పదార్థాలు అక్కడ వేయడం వలన కుక్కలు వాటిని తినడానికి వచ్చి రోడ్డుకు అడ్డంగా తిరగడం వలన చాలా ప్రమాదాలు కూడా జరిగి మృతి చెందిన సంఘటనలు అనేకంగా ఉన్నాయని మంగళవారం డిపిఓకి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదుని చెప్పటం జరిగింది. వెంటనే కోడి వేస్ట్ పదార్థాలు అన్నిటినీ అక్కడ వేయకుండా డంపింగ్ యార్డులో వేయించాలని కోరారు.ప్రజలు ఆ డస్ట్ వేస్ట్ వేయడం వల్ల వాహన దారులు వాసనకి తట్టుకోలేక పోతున్నారు. వెంటనే చికెన్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన వారిలో నడిగడ్డ హక్కులు పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్, జోగులాంబ గద్వాల్ జిల్లా ఆర్ఎస్పీ టీమ్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ పాల్గోన్నారు.

# పేదవారికి అండ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**• వనపర్తి ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులు చెక్కులు పంపిణీ**

**శ్రీరంగాపూర్, జనవరి 7, (జనంసాక్షి):** వనపర్తి ప్రజాభవన్‌లో నియోజకవర్గ పరిధిలోని అన్ని పట్టణ, మండలాల పరిధిలోని పలు వార్డు మరియు గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాల సంబందించిన లబ్ధిదారులకులి మండల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. శ్రీరంగాపూర్ పట్టణానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ?1,49,000 కంబాలాపూర్ గ్రామానికి 67,500 నాగరాల 9000వేల రూపాయలు సేరుపల్లి 48,500 జానంపేట ఒక లక్ష 10000 వెంకటాపూర్ 17వేల రూపాయలు తాటిపాముల గ్రామానికి 1,92,000 మొత్తము సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షల 90వేల రూపాయలు వనపర్తి ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తుడి మెగా రెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల ప్రజలకు ప్రజాపాలన అంటే ఈ విధంగా ఉండాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న, ఆపదలో ఆసరా అందించిన వివిధ గ్రామాల భాదితుల పక్షాన నిలిచిన స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి లబ్ధిదారులు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు శ్రీరంగాపూర్ మండల ప్రజలు ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ, మండల ప్రజానీకం హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం నాయకులు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసాల నరేందర్ రెడ్డిమండల బిసిసెల్ ప్రెసిడెంట్ పలుస రాజ గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న మండల ఎస్టి



నాయకులు బలరాం నాయక్, కంబాలాపూర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ బుడ్డయ్యా జె. కృష్ణయ్య జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వెల్టూరి విజయ్ కుమార్ రెడ్డి, తాటిపాముల యోగానంద రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు శేరుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మండ గిరి చిన్న గోవిందు యాదవ్, నాయకులు, కార్యకర్తలు మేఘన్న బలగం పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత వారోత్సవాల్లో విద్యార్థులకు అవగాహన : ఎస్సై నర్సింలు





**చిలప్ చేడ్, జనవరి 7, (జనంసాక్షి):** మండలంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చిలప్ చేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై నర్సింలు విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించిన విషయాలపై ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నర్సింలు మాట్లాడుతూ మైనర్లు అయినట్టు వంటి విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడపరాదని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు కూడా రోడ్డుపై పాటించాల్సిన నియమ నిబంధనలను వివరంగా చెప్పాలని రోడ్డు ప్రమాదంతో ఒక్క వ్యక్తే నష్టపోడు అతడి కుటుంబం మొత్తం రోడ్డుపై పడుతుందని మద్యం సేవించి నడిపే వారి వల్ల వారికి కాకుండా ఇతరులకు కూడా ప్రమాదమేనని రోడ్డుపై డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించి క్షేమంగా వారి గమ్యానికి చేరుకోవాలని మీ కుటుంబ సభ్యులకు విద్యార్థులు మీరు చెబితేనే వింటారు ఏ తండ్రి అయినా తమ పిల్లలు చెబితే వింటారు అందువల్ల మీరు మీ మీ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రతపై నియమాల గురించి తెలియజేయాలని విద్యార్థులకు ఎస్సై నర్సింలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ ఉపాధ్యాయులు రమేష్ ఆదినారాయణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ మిస్బాదిన్, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది శశిధర్ రెడ్డి, రవి, కవిత, అశోక్, జాన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై తల్లిదండ్రులతో పాటు
# ప్రజల్లో అవగాహన కల్పించాలి

- **విద్యార్థినీ విద్యార్థులకు సూచనలు ఇచ్చిన**
- **జిల్లా విద్యాధికారి రాధాకిషన్**





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 7, (జనంసాక్షి):** విద్యార్థినీ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులతో పాటు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తెలిపారు. జిల్లాలోని హవేలీ ఘన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులతో పాటు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని, 18 సంవత్సరాల వరకు వాహనాలు నడపకూడదన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, శ్రీలేఖలు విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, ప్రమాదాల నివారణ కొరకు తగు సూచనలు, జాగ్రత్తలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై వేసిన రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, మండల విద్యాధికారి మధుమోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
# మహిళా చట్టాలపై అవగాహన

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 7, (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమంలో భాగంగా మహిళలకు చట్టాల గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ వర్క్ ప్లస్ అరేంజ్మెంట్, వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు చైల్డ్ మ్యారేజ్ గురించి ఆశ మహిళలకు వివరించారు. మరియు పోక్స్ యాక్ట్ గురించి వివరించార. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్స్181, 1098, 100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని, సేఫ్ టచ్ అండ్ సేఫ్ టచ్ గురించి, అలాగే రమేష్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్, వివరించారు. మహిళా సాధికారత టీమ్ జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, ఫైనాన్షియల్ లెటర్స్ ఎస్ ఎఫ్ ఎల్ రమేష్ మరియు డాక్టర్. రమేశ్, డాక్టర్. సారిక, ఎంపిహెచ్ఇవో మదన్మోహన్, పిహెచ్ఎన్ ఏసుమని, సూపర్వైజర్ మార్త, ప్రియాంక గ్లోరీ ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





# 108 అంబులెన్స్ ఉచిత సేవలు వినియోగించుకోండి

**• ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్**

**ఉర్కొండ, జనవరి 07, (జనంసాక్షి):** జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు, వాటి పనితీరును మందులు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసు పత్రికి తరలించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్‌కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బు లను వృధా చేసుకోవద్దని అన్నారు. మండల కేంద్రంలోని అదేవిధంగా మండల పరిసర ప్రజలు అందరూ 108 సేవలను ఉపయోగించు కోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మారుతి, పైలట్ సాయిబాబు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో జానయ్య

**కృష్ణ, జనవరి 07, (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో ఎంపీడీఓ జానయ్యా పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**ఝరాసంగం, జనవరి 7, (జనంసాక్షి):** మండల పరిధిలోని క్రిష్ణాపూర్ గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేషం పరిశీలించారు. మొక్కజొన్న పంటకు తెగుళ్ళు సోకకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలో అనే విషయంపై రైతులకు సలహాలు, సూచనాలు అందజేశారు. ఏఈవో సంపత్, రైతులు సంగమేష్, వీరన్న, హనుమంతు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఉమా



**సదాశివపేట, జనవరి 7, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర ఇండ్ల సర్వేను మంగళవారం సదాశివపేటలోని ఆరో వార్డు కృష్ణానగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ ఉమా పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సర్వేను ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రజల స్థితిగతులను పరిశీలించి జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. వార్డు కౌన్సిలర్ గుండు రవి, ఆర్పి సరళ, వార్డ్ ఆఫీసర్ గణేష్, నర్సింలు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఫిబ్రవరి 2 వరకు చివరి తేదీ
- అందోల్ గురుకుల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లింగారెడ్డి



**జోగిపేట, జనవరి 7, (జనంసాక్షి):** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి గురుకుల పాఠశాలల్లో చేపట్టే అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. అందోల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లింగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల డిసెంబర్ 21 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, ఇట్టి దరఖాస్తులకు వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ దరఖాస్తుల గడువు ముగుస్తుందని, రూ.100 రుసుము చెల్లించి ఫిబ్రవరి 2వ తేదీలోపు %https://-tgcet. cgg. gov. in% ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఫిబ్రవరి 23న గురుకుల ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లీష్, తెలుగు, గణితం సంబంధించి 100 మార్కుల ప్రశ్న పత్రం ఉంటుందన్నారు. విద్యావంతులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని, గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకొని నాణ్యమైన విద్యబోధన పొందాలన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**హత్నూర, జనవరి 7, (జనంసాక్షి):** కెసిజిఎఫ్ వాసవి క్లబ్ బుద్ధ పూర్ణిమ హైదరాబాద్‌వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సికింద్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం కోసం సంస్థ ఎప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రఘు కుమార్, కోశాధికారి మురళీకృష్ణ,రీజనల్ చైర్ పర్సన్ రమేష్ గుప్తా, మధుసూదన్, సుధాకర్ గుప్తా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్ రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగింపు



**జిన్నారం, జనవరి 7, (జనంసాక్షి):** గుమ్మడిదల మండలం నల్లవల్లి అట్టివి ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్న భారీ రోడ్ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం గుమ్మడిదల నుండి నర్సాపూర్ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ చెట్ల పొదలను జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో చెట్ల పొదలను తొలగించారు. నైముద్దీన్ మాట్లాడుతూ భారీ ఘోర రోడ్డు ప్రమాదం పట్ల తీవ్ర మనస్థాపానికి గురయ్యానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేశ్వర్ రెడ్డి, అటవీ శాఖ బీట్ అధికారులు, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## కేసులు నమోదు చేస్తాం : ఎస్ఐ

**పాపన్నపేట, జనవరి 07, (జనంసాక్షి):** బడీడు పిల్లలు మైనర్లను పనులలో చేర్చుకుంటే చర్యలు తప్పవని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా మండలంలో ఆపరేషన్ స్మైల్ జిల్లా సభ్యులు మంగళవారం వ్యాపార సంస్థలు, దుకాణాలు హొటళ్ళు, ఇటుక బట్టీల వద్ద తనిఖీలు నిర్వహించారు. నార్సింగిలో ఓ ఇటుక బట్టీ వద్ద ఓ బాలుడు పని చేస్తుండడాన్ని గుర్తించారు. సంబంధిత ఇటుక బట్టీ నిర్వాహకుడు,కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

# దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి





**మక్తల్, జనవరి 07, (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి దేవాలయంలో విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర అనే అంశంపై పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో మక్తల్ పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్రెం నారాయణ, రఘు ప్రసన్న భట్, ప్రతాప్ రెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ హాజరారయ్యారు. అనంతరం పూజా కారక్రమం నిర్వహించారు. ముఖ్య వక్త ముడుమాల్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తుచేశారు. భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింప చేయడంలో, యువశక్తిని చైతన్యపరచడంలో వివేకానందుని కృషి అమూల్యం, అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూ ఏబీవీపీ ముందుకు నడుస్తోందని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా విద్యార్థులు పని చేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉందన్నారు అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం పరీక్షలలో ప్రథమ స్థాయి పొందిన కేరళ స్కూల్ విద్యార్థిని సాత్విక కు 2025 రూపాయలు జ్ఞాపికను, ద్వితీయ బహుమతి పొందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చందన చరిత లక్ష్మీ కి 1025 రూపాయల బహుమతి జ్ఞాపిక అందచేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఏబీవీపీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు వంశి, వినయ్, నవీన్, సందీప్, నాని, నిహాల్, శరణ్ పాల్గొన్నారు.

## రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి



**జిన్నారం, జనవరి 7, (జనంసాక్షి):** గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ.శ్రీ.శ్రీ.కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఆలయ ముఖమండపానికి మార్కింగ్ చేసి ముగ్గు వేయడం జరిగింది. దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, కుమార్ గౌడ్,ప్రకాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బుచ్చ గారి పెద్ద కిష్టారెడ్డి, తుపాకుల రాజు, బుచ్చగారి రామిరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బక్క సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**చేర్యాల, జనవరి 07, (జనంసాక్షి):** రైతు భరోసా, రైతు కూలీలకు డబ్బులు వేస్తుండటంతో రైతులు ఆనందంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలో జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భం గా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసిందని ఇప్పుడు రైతు భరోసా, రైతు కూలీలకు డబ్బులు వేస్తుండటంతో రైతులు ఆనందంతో ఉన్నారని ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు సిగ్గు తెచ్చుకొని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతులకు మేలు చేయడంలో ఎప్పుడు ముందుంటాడని ఇప్పుడు రైతు భరోసాతో మరొకసారి రైతులకు మేలు చేస్తున్నాడని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ గురించి కొమ్మూరి ప్రతాపరెడ్డి,సీఎం రేవంత్ రెడ్డిని ఇతర మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చి రెవెన్యూ డివిజన్ తీసుకు వస్తున్నారని, గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ రెవెన్యూ డివిజన్ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు దొంగ జేఏసీ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జనగామ ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అందుకే ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని అన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మహిళ ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఎంతో మోసం చేసిందని ఇప్పుడు రైతుల గురించి ముసలి కన్నీరు కారుస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పుడు రైతులకు రైతు భరోసా రైతు బీమా రైతు కూలీలకు 12,000 రూపాయలు ఇవ్వడం చాలా సంతోషకరమని ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు బుద్ధి తెచ్చుకొని మసులుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వంగా జయ, బందీగ రాకేష్ కృష్ణ, అందె నాని బాబు, కర్క సంతోష్ రెడ్డి, ఆడెపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, కాటం శ్రీను, ముస్త్యాల యాద గిరి, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ఆడె పు నరేందర్, తోళ్ల రాజేశ్వరి, అల్లం శ్రీనివాస్, పాల లక్ష్మి నారాయణ, తడక లింగం, మామిడాల నాగరాజు, బైతి శ్రీనువాస్, బైరగోని భాను గౌడ్, బండారి కనకయ్య, ఎండీ జహిరోద్దిన్, కాశెట్టి ఉపేందర్, పచ్చిమడ్ల వెంకటయ్య, పొతుగంటి ప్రసాద్, అంబాల బుచ్చి రాములు, అంబాల శ్రీని వాస్, వెలుగల రఘువీర్, కొలుపుల యాదగిరి, అల్లం రవి, బుడిగే వెంకటేష్, రమేష్ నీలం సన్నీ, భూమని బాలరాజు, ఆరుట్ల వినీత్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.